17
సూర్య
చిత్తూరు జిల్లా తిరుపతి జిల్లా
శుక్రవారం | 02 ఫిబ్రవరి 2024 | పేజీలు 8



## సత్యవేడు నియజకవర్గంలో

# రాజకీయ గందరగోళం

వైసీపీ పార్టీ తరుపున నిన్న ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటనతో ఆశ్చర్యానికి లోనై నివ్వరపోయిన క్యాడర్....

అసలు వైసీపీ అధిష్టానం లో ఏం జరుగుతోంది....రాష్ట్రానికి మారుమూల ఉన్న సత్యవేడు నియోజక వర్గ పరిస్థితులపై రాజకీయ, సామాజిక, అంచనాలు తప్పయా....? దశాబ్దాలుగా రిజర్వుడ్ నియోజకవర్గమైన సత్యవేడులో అర్హులైన నాయకులు ఎవరూ లేరా...? ఉన్న వారికి ఆ అర్హత లేదని అధిష్టానం భావిస్తోందా....? లేక శాసిస్తుందా....?అసలేం జరుగుతోంది వారి లెక్కలేంది...?

అని క్యాడర్ చర్చించుకుంటోంది...టిడిపి పరిస్థితి కూడా దాదా పు ఇలానే ఉంది

సత్యవేడు, మేజర్ న్యూస్.

ఓ నాయకుడిని ఎన్నుకొని ఎన్నికల బరిలో దింపే ముందు ఆ ప్రాంతం స్థితిగతులు, పరిస్థితులు, అక్కడి సమస్యలు, అవసరాలు, అక్కడి వనరుల ప్రాముఖ్యత, సమస్యలపై అవగాహన ఉన్న వారిని బరిలోకి దింపా లని అనుకుంటే ప్రజల్లో ఆ పార్టీకి గానీ వారి కీలక నాయకులకు గాని ప్రజల్లో ఆదరణ పెరిగే అవకాశాలు ఉన్నాయి...అంతేగాని నియోజకవర్గంలో పరిచయమే లేని వ్యక్తి ఇక్కడి పరిస్థితులపై సమస్యలపై అవగాహన లేని వ్యక్తులను అభ్యర్థులుగా ప్రకటిస్తే... స్థానికంగా ప్రజలు ఏ లెక్కలు వేసుకోవాలి... ముఖ్యంగా ఆ క్యాడర్.... లో జరుగుతున్న చర్చ ఇదే...ఏది ఏమై నారాష్ట్రానికి సరిహద్దులో మారుమూల ఉన్న సత్యవేడు నియోజకవర్గం అంటే ఏ పార్టీకైనా సరే కేవలం బయటి నిరుద్యోగ రాజకీయ నాయకులకు ఉపాధి కేంద్రంగా మారింది అనేది వాస్తవం.... చరిత్ర ఇదే చెప్తో ంది.....ఆయా రాజకీయ పార్టీలు తమ గెలుపోటముల వేదికగా వాడుకుంటున్నారే తప్ప ఇక్కడి ప్రజల పరిస్థితులు స్థితిగతులు వనరులు వాటి విలువ ప్రాముఖ్యత....

మిగతా 2లో

మంత్రి రోజాకు

# సీట్ దక్కేనా?

నగరిలో రాజుకుంటున్న అసమ్మతి కుంపటి... అశోక్ రాజు వైపు వై సి పి మొగ్గు

రోజా స్టైలే వేరు...కలుపుకుని పోవడం లో విఫలం.

(తిరుపతి,. మేజర్ న్యూస్ బ్యూరో)



జబర్దస్త్...అంటేనే తాక్కున గుర్తుకు వచ్చే సెలబ్రిటీ మంత్రి రోజా.. .సినీ ఫీల్డ్ లో మంచి గ్లామర్ ఉన్న వ్యక్తి...అటువంటి రోజాకు ఈసారి నగరి అసెంబ్లీ నుంచి సీట్ ఇస్తారా? ఇస్తే పోటీ చేసి గెలుస్తారా.. అనేది సవాలక్ష ప్రశ్నలు తొలుస్తున్నాయి...వై సి పి వర్గాల్లో...అయితే ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు మళ్ళీ నగరి నుంచి రోజానే పోటీ చేస్తారని...గెలుపు మాత్రం నల్లేరు మీద నడకగా ఉందని అనుచర వర్గాలు చెప్తున్నాయి...ఈ క్రమం లో ఆమెకు సొంత ఇంటి సెగ రాజుకుంటోంది...అసమ్మతి వర్గం కారాలు, మిరియాలు నూరుతున్నారు..దీంతో సీట్ గ్యారంటీ అనేది గోడ మీద పిల్లి లాగా ఉంది..కానీ పెద్దిరెడ్డి వర్గం మాత్రం కొత్త వ్యక్తిని తెర మీదకు తీసుకొచ్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం..ఇందులో భాగంగా క్షత్రియ వర్గం అధికంగా ఉన్న పుత్తూరు, నగరి లో సిద్దార్థ కళాశాల అధినేత అశోకరాజు వైపు వై సి పి అధిష్టానం? తెరమీదకు తీసుకురావడానికి ఆలోచిస్తున్నట్లు సమాచారం...

మిగతా 04

## మహిళా వర్సిటీ టెక్ పేస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

మార్చి 5,6 న పండుగ వాతావరణంలో నిర్వహణ

ఘనంగా ఏర్పాట్లు

వివిధ యూనివర్సిటీల నుంచి విద్యార్థుల హాజరు

వి సి భారతి వెల్లడి

వివరాలు 4లో

## సీఎం జగన్ కే పట్టాభిషేకం



మాట్లాడుతున్న మోహిత్ రెడ్డి

వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలోనే సంక్షేమం

2024 కురుక్షేత్ర యుద్ధంలో విజయం మనదే..

తుడా ఛైర్మెన్, చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

మన తరాల పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు చెవిరెడ్డి పాలన ఆవస్యం

వేడుకగా ' వై ఏపీ నీడ్స్ జగన్ ' కార్యక్రమం

వివరాలు 5లో

## బిసిలను బలి కోరుతున్న వైయస్సార్ పార్టీ



మాట్లాడుతున్న బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

తెలుగుదేశం పార్టీ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

సమాజ ంలో చేతి వృత్తులను నమ్ముకొని జీవిస్తున్న బలహీన వర్గాలకు చెందిన వారిని, అణచి వేతకు గురవుతున్న బడుగులను అక్కున చేర్చుకొని కాపాడాల్సిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల బిసిలు బలి కోరుతున్నాడని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు

## సిద్ధం అనే హొర్డింగ్ లను బ్యానర్లను

# తక్షణమే తొలగించాలి

లేనిపక్షనా యుద్ధం అని మేము కూడా కడతాం జనసేన..



కమిషనర్‌కు వివరిస్తున్న జనసేన నేతలు

(తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో)

తిరుపతి సిటీ లో మరియు చుట్టుపక్కల వెలసిన సిద్ధం అనే హొర్డింగ్ లకు బ్యానర్లకు చలానా రుసుము ఎవరు చెల్లించారు.?తిరుపతి లో సిద్ధం అంటూ వెలసిన పెద్ద, పెద్ద హొర్డింగ్ లకు బ్యానర్లకు ఎవరు పర్మిషన్ ఇచ్చారు, వాటికి చెల్లించవలసిన చలానా రుసుమును ఎవరు చెల్లించారు.? ప్రభుత్వమా.. లేక అధికార పార్టీ నేతలా.? ఎవరూ చెల్లించారు, ఎంత చెల్లించారో తెలియజేయాలని గురువారం వాటి వివరాలు తెలియాలని, ప్రజల సందేహాలను నివృత్తి చేయడం కొరకు కమిషనర్‌ను జనసేన నేతలు కోరారు.

## భారీ నగదు పట్టివేత



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి

5,12,91,180 నగదు స్వాధీనం

ఆరుగురు ముద్దాయిలు అరెస్ట్

తిరుపతి, ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్ బ్యూరో) ఎలక్షన్ కోడ్ సమీపిస్తున్న తరుణంలోలో భాగంగా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో గూడూరు రూరల్ సీఐ గూడూరు వన్ టౌన్ సి గూడూరు రూరల్ ఎస్సై మరియు చిలుకూరు ఎస్సైలు సిబ్బందితో కలిసి గురువారం వాహనాలను తనిఖీలు చేపట్టారు. నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైనఏర్పాట్లు చేస్తున్నారు. గూడూరు నియోజక వర్గం వ్యాప్తంగా చెక్పోస్టులు పెట్టివిస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీల్లోపోలీసులు భారీగా నగదు పట్టుకున్నారు. ఐదు కోట్ల 12 లక్షల 91 వేల 180 రూపాయలను భారీ నగదును పోలీసులు సీజ్ చేశారు. ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు. గురువారం గూడూరు పట్టణంలోని గూడూరు సర్కిల్ కార్యాలయంలో గురువారం గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలు పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గూడూరు రూరల్ సీఐ ఎస్సై వారి సిబ్బందితో కలిసి ముగ్గురు వ్యక్తులను

వివరాలు 2లో

## టెస్ట్ మ్యాచ్ స్కోరర్‌గా కేఎం.షణ్ముగం ఎంపిక

### అభినందనలు తెలిపిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి.



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**అంతర్జాతీయ క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌కు ముఖ్య స్కోరర్‌గా తిరు పతికి చెందిన కేఎం. షణ్ముగం ఎంపికయ్యారు. శుక్రవారం విశాఖ వేదికగా ఇండియా–ఇంగ్లాండ్ మధ్య క్రికెట్ టెస్ట్ మ్యాచ్ జరుగునుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ మ్యాచ్‌కు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున ప్రధాన స్కోరర్‌గా నియామకం కావడంతో షణ్ముగంను ఉమ్మడి చిత్తూరు జిల్లా బాయ్స్ అండ్ గర్ల్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలతో పాటు పలువురు క్రికెట్ క్రీడాభిమానులు ప్రత్యేకంగా అభినందించారు.

## వైభవంగా సుబ్రమణ్య స్వామి ఆలయంలో రాజగోపురం కుంభాభిషేకం



కుంభాభిషేకం దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :**కార్వేటినగరంలో కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి ఆలయంలో రాజగోపురం మహా కుంభాభిషేకంలో భాగంగా ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వపిాంచారు. విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం అష్ట బంధ సమర్పణ, పంచగవ్య, నాడి సంధానం, సుబ్రహ్మణ్యం స్వామి వారికి షోడశ కళ్యాణ హెూమం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ అధ్యక్షులు కేశ వరెడ్డి మాట్లాడుతూ గోపుర నిర్మాణానికి నిధులు కేటాయించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణ స్వామికి, ఎండోమెంట్ అధికారులకు, ఆలయ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలిపారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే హరికథ కాలక్షేప నిర్వహించడం జరిగింది, కలిశాబిషేక దాతలు సుభాషిని శ్రీధర్ రాజు, ప్రభావతి శ్రీధర్ రాజు, వసంత తిరుమల్ నాథ్, కావ్య దినేష్, బంగారమ్మ గోవింద్ రెడ్డి, అరుణ వెంకటసుబ్బయ్య, రమ్య రాణి చంద్రశేఖర్, శ్రీదేవి ప్రసాద్ రెడ్డి, అశోక రెడ్డి ఉష ఉమ శంకర్, కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కార్య నిర్వహణ అధికారి కృష్ణ నాయక్ సభ్యులు కుప్పారెడ్డి, పయణీ, కుమార్ ఆచారి, మంజుల జయమ్మ రేవతి హరికుమార్ పాల్గొన్నారు.

## టిటిడి చైర్మన్ భూమనను కలసిన డిప్యూటీ కమిషనర్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్**

తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. డిప్యూటీ కమిషనర్‌గా నూతన బాధ్యతలను చేపట్టిన అనంతరం గురువారం భూమన నివాసనికి చేరుకొని పుష్పగుచ్చం సమర్పించి, దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారి సేతు మాధవ్ ఉన్నారు.



టీటీడీ చైర్మన్‌ను సన్మానిస్తున్న డిప్యూటీ కమిషనర్

## ప్రతి గడపను అభివృద్ధి చేస్తాం

### టిడిపి అధికారంలోకి వస్తే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినిల్,,



పులిపర్తి వినిల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి గడపను అభివృద్ధి చేస్తానని టిడిపి యువ నాయకుడు పులివర్తి వినిల్ అన్నారు. గురువారం పుల్లమ్మ నాయుడు కండ్రిగ పంచాయతీలో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు గ్యారెంటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గడపగడపలో ఆయనకు మంగళ హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజక వర్గంలో పరిశ్రమలు స్థాపించాలని యువతను ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. ఎర్రచందనం, మట్టి మాఫియా, ఇసుక మాఫియా లను అణిచే వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రామ చంద్ర పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్నబాబు, తెలుగు దశ పార్టీ సీనియర్ నాయకులు జెడి జగన్, మురళి నాయుడు, రెడ్డప్ప నాయుడు, గోపాల్ నాయుడు, విజయ్ కుమార్, చంగయ్య, లెక్కల సురేంద్ర నాయుడు తదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులకు మామిడి పై అవగాహన

**రామచంద్రపురం,మేజర్ న్యూస్ :** మామిడి సాగు పై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి దశరధరామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నడవలూరులో పలు మామిడి తోటలను సందర్శించారు. ఈ నేపథ్యంలోనే రైతులు మామిడి పూత సక్రమంగా రాలేదని అతని దృష్టికి తీసుకువచ్చారు. మామిడి పూత రావడానికి తీసుకోవలసిన సస్యరక్షణ పై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ మండల అధికారి సునీల్ రైతులు తదితరులు పాల్గొన్నారు



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## సేంద్రియ ఎరువులు తయారు చేసిన కూరగాయలు ప్రదర్శన

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

కార్వేటినగరం మండలంలో ఉన్న వ్యవసాయ రైతులు సేంద్రియ ఎరువుతో పండించిన కూరగాయలను ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రదర్శనను పి పి లతా బాలాజీ, సర్పంచ్ ధనంజయవర్మ సేంద్రియ వ్యవసాయ పద్దతిలో పండించిన ఆకుకూరలు , కూరగాయలు స్టాల్ ను ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు పండించిన పంటలు ఆరోగ్యానికి అన్నారు. ప్రతి గురువారం సేంద్రియ కూరగాయలు మరియు ఆకు కూరలు స్టాల్ ను ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవా లి ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి , హేమలత, ఎంపీడీవో మోహన్ మురళి, ఎంపీటీసీ సభ్యులు మురుగయ్య, హమీద్ రైతులు ఏఈవోలు హేమాద్రి, గాయత్రి, పాల్గొన్నారు.

## జిల్లా నారాయణ ప్రీమియర్ లీగ్ పోటీలలో కుప్పం విద్యార్థుల ప్రతిభ

**కుప్పం, మేజర్‌న్యూస్ :**గత ఆదివారం పుంగనూరు నారాయణ పాఠశాల క్రీడా మైదానంలో చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల ప్రీమియర్ లీగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో నారాయణ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచారని వారు తెలిపారు. సీనియర్ బాలికల కబడ్డీ ,కోకో పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసుకొన్నారని తెలిపారు. సీనియర్ బాలికల త్రో బాల్ మరియు సీనియర్ బాలుర వాలీబాల్ విభాగంలో మూడోవ స్థానం గెలుచుకున్నారని తెలిపారు. అథ్లెటిక్స్ విభాగంలో హెచ్. సౌమ్య 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, జూనియర్ బాలికల 200 మీటర్ల రన్నింగ్‌లో ధనుష్ ప్రియా, సీనియర్ లాంగ్ జంప్ బాలికల విభాగంలో చరణ్య మొదటి స్థానం, సీనియర్ బాలుర విభాగంలో షాట్ పుట్‌లో 9 వ తరగతి కి చెందిన యస్. ధనుష్ మొదటి స్థానం, చక్రి ద్వితీయ స్థానంలో గెలుపొందారు. ఈ సందర్భంగా చిత్తూరు చిత్తూరు



జిల్లా పాటశాల డిజీయం కొండల రావు, ఏజీయం పణి కుమార్, ఆర్ ఐ ప్రసాద్, ప్రిన్సిపాల్ విజయ్, కాలేజ్ ఏజీయం బాలకృష్ణ, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఓ నరేష్, ఏడీ ప్రదీప్, హై స్కూల్ వైస్ ప్రిన్సిపల్ లక్ష్మణ్, పి.ఇ.టి విజయ్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గంలో గ్రామ స్థాయిలో వైసీపీ కార్యకర్తల ఆవేదన

**సత్యవేడు, మేజర్‌న్యూస్**

:సత్యవేడు నియోజకవర్గంలో ఉన్న రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి మండల స్థాయి నాయకు లారా,కార్యకర్థలారా మన వైఎస్ఆర్సిపి గురించి మీ మనసులో ఉన్న భావాల్ని నిర్మోహమాటంగా పోస్టుల రూ పంలో కావచ్చు మాటల రూపంలో కావచ్చు రాతల రూ పంలో కావచ్చు వ్యక్తపరచండి ఏ నాయకులైన వారి వారి స్వలాభం కోసం చూసుకోకుండా గ్రామ స్థాయి కార్యక ర్తలు గ్రామస్థాయిలో పార్టీ పరిస్థితి ఆలోచించి అభ్యర్థి విషయంలో ముందడుగు వేయండి అంతేకానీ ఇతను వస్తే నాకు అనుకూలం ఇంకొకరు వస్తే మనకు అనుకూలం కాదు కాబట్టి వారి అనుకూలతను బట్టి వారి పలుకుబడిని బట్టి ఎవరికనుకూలమైన అభ్యర్థి వచ్చారని చంకలు గుద్దుకుంటే నిజమైన కార్యకర్తలను కోల్పోవాల్సి వస్తుంది ఎవరో ముక్కు మొహం తెలియని మనిషి అభ్యర్థి అయితే ఏ కార్యకర్తకు తెలియకపోతే మన పనులు సులువు అయిపోతాయని వ్యాపారాలు చేసుకుంటున్న నాయకులు సంతోషపడి సంబరపడుతున్నారేమో జాగ్రత్త సు పార్టీ మనుగడ సాధిస్తేనే అభ్యర్థి విజయం సాధిస్తేనే ఎవరైనా అధికారం చలాయించగలరు ఇక్కడ మన ఎమ్మెల్యే లేకపోతే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లాంటివాళ్ళు మీలాంటి ఉన్నత స్థాయి నాయకులకు లాబపడి సాయపడతారేమో మాలాంటి గ్రామస్థాయి నాయకుల పరిస్థితి ఏంటి నాయకులు గ్రామాల్లోకి వస్తే దేవుళ్లను చూసినట్టు చూసి మంచి మర్యాదలు చేస్తున్న కార్యకర్తలకు అన్యాయం చేయాలని చూడకండి.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :**కార్వేటి నగరం మండలం డిఎం పురం గ్రామానికి చెందిన కత్తిరిపల్లిలో సోషల్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న భీమారావు జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం, వృద్ధుల మధ్యలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. వీరి వెంట భార్య లోకేశ్వరి కుటుంబ సమేతంగా గాంధీ రాస్ సిబ్బంది వృద్ధులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్‌కు పెద్దపంజాణి బాలికల జట్టు



రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికల జట్టు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లా స్థాయిలో గురువారం జరిగిన మహిళల క్రికెట్ పోటీలలో పెద్దపంజాణి మండలం కోగిలేరు సచివాలయం పరిధిలోని పొట్టగా నిఎల్లెకు చెందిన బాలికల జట్టు ఎంపికైనట్లు పెద్దపంజాణి ఎంపీడీవో అబ్దుల్ రహీం తెలిపారు. చిత్తూరులో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవోతో పాటు ఎంపీపీ రెడ్డప్ప, జడ్పిటిసి సుష్మ కీర్తి, ఈపిఓపిఆర్డి శారదా దేవి, సర్పంచ్ రమేష్ బాబు, ఎంపిటిసి పరందామ, పంచాయతీ కార్యదర్శి మహేష్, నాయకులు శివశంకర్ రెడ్డి, భాస్కర్, ప్రకాష్, సుబ్రమణ్యం, హరిప్రసాద్ రెడ్డి, పీడీ తులసిరాం, అన్నాదొరై, గ్రామస్తులు రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికల జట్టును అభినందించారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం బాలాజీ కాలనీ వద్ద వెలిసిన సాయిబాబా ఆలయంలో 16వ వార్షికోత్సవ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం, సాయి వ్రతం, కుం కుమార్చనలు, మాధవరావు బెంగళూరు చెందిన వా రిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు కృపా లక్ష్మి, జిల్లా కార్యదర్శి ధనంజయ రెడ్డి, మండల కన్వీనర్ శేఖర్ రాజు, ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి, సర్పంచులు శేఖర్ రెడ్డి, దం శేఖర్ రాజు, శాంతి శేషాద్రి, పురుషోత్తం, జ్ఞానేశ్వరి చంద్రమౌళి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్, కత్తిరి పల్లిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయ వ్యాధి క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ రవి రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఆయన మాట్లాడుతూ వ్యాధి నుంచి బయటపడి సాధారణ జీవితంలో గడపాలని ఆయన తెలిపారు.



పౌష్టికాహారాన్ని అందచేస్తున్న డా.రవిరాజు




మాట్లాడుతున్న కె.నారాయణ

# ఎన్నికల కోసమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్

### సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

**(మేజర్ న్యూస్ బ్యూరో తిరుపతి)**

సార్వత్రిక ఎన్నికల కోసమే నరేంద్రమోదీ ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిందని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ చెప్పారు. తిరుపతి నగరంలోని గంధమనేని శివయ్య భవన్ లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఓట్ ఆన్ అకౌంట్ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అందమైన భాషతో అబద్ధాలు చెప్పారన్నారు. నిర్మలా సీతారామన్ ఉపాధి తప్పు... ఉద్యోగాల గురించి మాట్లాడక పోవడం బాధాకరమన్నారు. పన్నుల వ్యవ వ్యవహారంలో మోదీ ప్రభుత్వం కార్పొరేట్ రంగానికి పెద్ద పీట వేశారన్నారు. నేతిబీరకాయలో నెయ్యి ఎంత ఉందో బడ్జెట్ అదే విధంగా ఉందని నారాయణ వ్యంగాస్త్రాలు సంధించారు. పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో అయోధ్య అంశాన్ని లేవనెత్తడాన్ని నారాయణ ఆక్షేపించారు. బీజేపీ నేతల వైఖరితో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. లౌకిక రాజ్య మైన భారతదేశంలో మత కల్లోలాలను సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని నారాయణ ఆరోపించారు. అయోధ్య గురించి గొప్పలు చెబుతున్న మోదీ ప్రభుత్వం... గిరిజన మహిళ అయిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ప్రాణ ప్రతిష్ట కార్య క్రమానికి ఎందుకు ఆహ్వానించలేదని నారాయణ ప్రశ్నిం చారు. పార్లమెంటు భవన్ ప్రారంభోత్స వానికి కూడా రాష్ట్రపతిని పిలవలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దేశ అధ్యక్షురాలైన ద్రౌప దిముర్మును నరేంద్రమోదీ ప్రభుత్వం డమ్మీ చేశారన్నారు. రాముడిని అడ్డం పెట్టుకుని బ్లాక్ మెయిల్ రాజకీయా లకు బీజేపీ నేతలు పాల్పడుతున్నారని ఆయన ఆరోపిం చారు. త్వరలో ఎన్నికలు జరిగే కేరళ రాష్ట్రంలో గవర్నర్ ఆర్ఎస్ఎస్ కార్యకర్త కన్నా హీనంగా ప్రవర్తిస్తున్నా డన్నారు. ఓ గవర్నరు ఇలా ప్రవర్తించడం బాధాకరమన్నారు. న్యాయవ్యవస్థను నరేంద్రమోదీ ధ్వంసం చేస్తున్నారన్నారు. దేశంలో అభివృద్ధి జరగలేదు కాబట్టే... శ్రీరా ముడిని అడ్డం పెట్టుకుని ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తోందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను అదానికి అప్ప గించేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. ఇక 5కోట్ల మంది ఆంధ్రులకు అన్యాయం జరుగుతుంటే జగన్ కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నారాయణ నిలదీశారు. జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తే తమకు కులం అంటగట్టారన్నారు. ఇది చాలా బాధాకరమన్నారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు, సొంత చెల్లెలు వైఎస్ షర్మిళ విమర్శలపై జగన్మోహన్ రెడ్డి ఎందుకు సమాధానం చెప్పడం లేదన్నారు. చంద్రబాబు వదిలిన బాణం షర్మిళ అని వైసీపీ నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఏపీలో ప్రతికూలమైన పరిస్థితులు కనిపిస్తుండడంతో జగన్ మోదీ జపం చేస్తున్నారన్నారు. ఇక జగన్ రాసిచ్చిన బూతులనే ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారని నారాయణ చెప్పారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఎక్కువ భాగం హత్యలు, అత్యాచారాలు, ఎర్రచందనం, స్మగ్లింగ్, ఇసుక మాఫియా, భూ కబ్జాలతో సంబంధం ఉన్న వారేనని ఆయన ఆరోపిం చారు. ఎన్నికలు సమీపించడంతోనే కోతికత్తి కేసును పెండింగ్ లో పెట్టారన్నారు. కోడి కత్తి శీను ఐదేళ్లుగా విచారణ ఖైదీగా జైలులో ఉన్నప్పటికీ జగన్ సాక్ష్యం చెప్పడానికి వెళ్లక పోవడం బాధాకరమన్నారు. జగన్ సాక్ష్యం చెప్పడానికి వెళితే అసలు కుట్ర బయట పడుతుందనే ఉద్దేశ్యంతోనే కోడికత్తి శీను విషయంలో జాప్యం చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ కు తగిన గుణపాఠం చెప్పాలని నారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, పెంచలయ్య, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే

# ఆడుదాం ఆంధ్ర పోటీలు.



విజేతలకు బహుమతులను అందచేస్తున్న దృశ్యం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్ర పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ తెలిపారు. ఎస్వీయూ స్టేడియంలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలు గురువారం ముగిసాయి. క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులను ప్రశంస పత్రాలను ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలుగు తీసేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు తమ క్రీడాకారులు ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ ఆడుదాం ఆంధ్ర పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన జట్లకు రాష్ట్రస్థాయి పోటీలు విశాఖపట్నంలో జరగనున్నాయనితెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ సయ్యద్ సాహెబ్, డైనమోస్ ఫుట్బాల్ క్లబ్బు సీనియర్ మెంబర్ రమణ కోచ్లు మాలిని హిందూజ, గోపి, ప్రేమ్, వినోద్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

# మహిళా వర్సిటీ టెక్ పేస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

(తిరుపతి,మేజర్‌న్యూస్ బ్యూరో) **:**తిరుపతి శ్రీ పద్మావతి వర్సిటీలో మార్చి 5, 6 తేదీల్లో జరగనున్న టెక్ ఫస్ట్ కార్యక్రమ నిర్వహణ పోస్టర్ ను వర్సిటీ విసి భారతి, రిజిస్ట్రార్ రజని లు ఆవిష్కరించారు..రెండు రోజుల పాటు వర్సిటీ లో పండుగ వాతావరణం లో జరగనున్న టెక్ ఫస్ట్ కు దేశం లోని పలు విశ్వ విద్యాలయాల నుంచి విద్యార్థులు హాజరు కానున్నారు..ప్రధానంగా వర్సిటీ లోని ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, మెకానికల్, ఈ సి ఈ విభాగాలు ఆధ్వర్యం లో ఈ సదస్సులు జరగనున్నాయి. ప్రతి విభాగం నుంచి కన్వీనర్, కో కన్వీనర్లను ఈవెంట్ విజయవంతం కోసం నియమించారు..సి ఎస్ ఈ నుంచి కన్వీనర్ గా లావణ్య, కో- కన్వీనర్ గా జి. రాధికలు నియ మితులయ్యారు..ఈ నాలుగు విభాగాల హెచ్ ఓడి లు నర్మత, సరితా, స్నేహాలత, మాధవిలు వి సి భా రతి, రిజిస్ట్రార్ రజని ల పర్యవేక్షణలో అన్ని ఈవెం ట్లలో టెక్ ఫస్ట్ దిగ్విజయానికి కృషి చేయను న్నారు.. అందులో భాగంగా గురువారం పోస్టర్ ను ఆవిష్కరి ంచారు..ఈ కార్యక్రమం లో వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ డి. భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్. ఎన్. రజని , ఎస్ఓఈటి డైరెక్టర్ ప్రొఫెసర్. పి.మల్లికార్జున, ప్రొఫెసర్లు, విభాగాధిపతి, కోఆర్డినేటర్లు, అధ్యాపకులు మరియు విద్యార్థి కన్వీనర్లు మరియు కో-కన్వీనర్లు ఎస్ ఓఈటి, ఎస్ పి.యం.వి.వి యొక్క టెక్ ఫెస్ట్ పోస్టర్లను విడుదల లో పాల్గొన్నారు.

**దిగువ వివరించిన విధంగా ఎస్ఓఈటి విభాగాలలో టెక్ఫెస్టను నిర్వహిస్తోంది:** 1.సి ఎస్ సి-సెలెస్ట్రా'మార్చ్ 5 వ తేదీ మరియు 6వ తేదీ...2.ఈ సి ఈ-సదర్వ మార్చ్ 12,13వ తేదీ...3.ఈ ఈ ఈ-విద్యుత్సవ్ మార్చ్ 14, 15వ తేదీ...4.మెక్-మెక్ అరెనా మార్చి 14,15వ తేదీ...టెక్ ఫెస్ట్ యొక్క ప్రధాన లక్ష్యం సబ్జెక్ట్ స్కిల్స్ను అప్గ్రేడ్ చేయడం మరియు యువతి యువకుల సృజనాత్మక మనస్సుల యొక్క వినూత్న ఆలోచనలను అన్వేషించడం.వివిధ ఈవెంట్లలో పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్పో, టెక్ ఐడియాజ్, టెక్నికల్ క్విజ్ మొదలైనవి ఉన్నాయి. వివిధ సాంకేతిక సంస్థలకు చెందిన విద్యార్థులు ఈవెంట్లలో పాల్గొంటారు

### అంగన్వాడి టీచర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:**

పలమనేరు ప్రాజెక్టు పరిధిలోని పెద్దపంజాణి మండలం కొలత్తూరు పంచాయతీ చెందిన ఆర్ ధనలక్ష్మి అంగన్వాడి వర్కర్ గా దాదాపు 20 సంవత్సరాలుగా పని చేసింది. వారి హక్కుల కోసం పోరాటంలో భాగంగా సమ్మె కాలంలో ఆమె అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గురువారం సిఐటియు ఆధ్వర్యంలో పలమనేరు ఆర్ డి ఓ కి మృతి చెందిన అంగన్వాడి టీచర్ భర్త వినతి పత్రం అందజేశారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేద్దాం

### స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ సి ఆర్ భారతి



మాట్లాడుతున్న చైర్మన్ భారతి

చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు లకు సంబంధించి ప్రభుత్వం అందించే నాణ్యమైన ఆహారాన్ని క్షేత్ర స్థాయిలో సకాలంలో అందించి ఇబ్బందులు రాకుండా చూడడంతో పాటు వారి సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేయాలని జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీకి చెందిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ సి ఆర్ భారతి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ చైర్మ న్ ఛాంబర్లో స్త్రీ మహిళ శిశు సంక్షేమ శా ఖకు సంబంధించిన స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లాలో 2420 అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని, 57 వేల మంది కి ఆహారం అందించడం జరు గు తుందని నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా అనీ మి యా రాకుండా చూడడం జరుగు తుందని వివరించారు. ఈ స ంద ర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎటువంటి సమయంలో కూ డా వారి ఆరోగ్యం పట్ల అశ్రద్ద తగదని వారు సంపూర్ణంగా ఆరో గ్యంగా ఉండేందుకు వారి ఆరో గ్య పరిస్థితులను ఎప్పటి కప్పు డు బేరీజు వేసి తగిన ఆహారం అందించాలని అన్నారు. అవస రమైన వారికి వైద్య సహాయం కూడా అందించాలని ఎట్టి పరి స్థితుల్లోనూ రక్తహీనత పరిస్థితులు లేకుండా చూడాలని అ న్నారు.

**మొదటిపేజీతరువాయి....**

### మంత్రి రోజాకు ఈసారి సీట్ దక్కేనా?

మంత్రి రోజా స్టైల్ వేరు. నగరి నియోజకవర్గంలో ఒక్క మండలం నేతతో కూడా ఆమె సఖ్యతగా ఉండరు. నగరి నియో జకవర్గంలో ఐదు మండలాలు ఉన్నాయి. ఐదు మండలాలకు చెందిన ముఖ్య నేతలు ఆమెకు వ్యతిరేకమే. ఈ ఐదుమండలాల నేతల్లో ఇద్దరు రాష్ట్ర స్థాయి పదవులు ఉన్న వారున్నారు. మిగి లిన వారు వారి వారి స్థాయిల్లో మండలాల్లో పట్టు ఉన్న వా రు ఉన్నారు. నగరి మున్సిపల్ చైర్మన్‌తోనూ గత నాలుగేళ్లుగా గొడవలే. సాక్షాత్తు ముఖ్యమంత్రి స్వయంగా అసమ్మతి వర్గం తో చేతులు పట్టించినా సఖ్యత...సయోధ్య కుదర లేదు..దీంతో ఇప్పటికి రోజాకు సొంత ఇంటి సెగ తప్పడం లేదు..ఈ నేపథ్యం లో రోజా వ్యతిరేక వర్గానికి పెద్దిరెడ్డి సపోర్టు ఉంది. నగరిలో రోజాకు చెక్ పెట్టేందుకు మంత్రి పెద్దిరెడ్డి సీరియస్‌గా ప్రయత్ని సున్నారని కొంత కాలంగా అభిప్రాయం ఉంది. రోజాకు వ్యతిరేకంగా గళం విప్పుతున్న వారికి పెద్దిరెడ్డి సపోర్ట్ ఉంది. దీంతో ఈసారి రోజాకు టికెట్ ఇచ్చినా గెలుపు కష్టం గా ఉన్నట్లు సమాచారం...

# బిసిలను బలి కోరుతున్న వైయస్సార్ పార్టీ

### తెలుగుదేశం పార్టీ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**అనాదిగా భారతీయ సమాజంలో చేతి వృత్తులను నమ్ముకొని జీవిస్తున్న బలహీన వర్గాలకు చెందిన వారిని, అణచివేతకు గురవుతున్న బడుగులను అక్కున చేర్చుకొని కాపాడాల్సిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల బిసిలు బలి కోరుతున్నాడని తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని తొట్టంబేడు మండల కేంద్రంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ముందు గత నాలుగున్నర సంవత్సరముల కాలంలో వైసిపి అరాచకాలకు బలైపోయిన దివంగత తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను స్మరించుకుంటూ, రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులైన బిసి సోదరసోదరీమణులకు ఘన నివాళి అర్పించారు. బిసి అంటే బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ కాదని, బిసి అంటే బంగారు క్యాస్ట్ అని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. బిసి లను అక్కున చేర్చుకొని ఆదరించింది ఒక్క బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మనమంతా గుర్తు చేసుకోవాలని సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయుడు, రెడ్డి వారి గురవారెడ్డి, దసరధచారి, మండల బిసి అధ్యక్షులు సురేంద్ర యాదవ్, బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శులు రేణుకా దేవి, డా.యం.ఉమేష్ రావు, మునస్వామి, తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు సదాశివం, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, గాండ్ల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, తెలుగు యువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కె.వి.ప్రతాప్, తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి, అధికార ప్రతినిధి చెంచయ్య నాయుడు,క్లస్టర్ మునిరజా నాయుడు,బిసి విభాగం తిరుపతి పార్లమెంటు కార్యదర్శులు యమ.యస్.రెడ్డి, భాస్కర్ గౌడ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు దొరైరాజ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, బీమాల వెంకటేశ్వర్లు, బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం ఏ మణి,సుధాకర్, మణి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు


బహిరంగ సభ స్థలానికి భూమి పూజ చేస్తున్న టిడిపి నేతలు

## చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు భూమి పూజ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఈనెల 6న గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని గంగాధర నెల్లూరు మండలం రామానాయుడు పల్లె బస్ రోడ్డు పక్కన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న బహిరంగ సభకు గురువారం భూమి పూజ నిర్వహించారు. చంద్రబాబునాయుడు నిర్వహించనున్న రా..కదలిరా! బహిరంగ సభ భారీ ఎత్తున జరగనున్నడంతో రాష్ట్ర మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తి నాని, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్, రాష్ట్ర ప్రభా వశీలులు చిట్టి బాబు, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్ స్థలా న్ని పరిశీలించి భూమి పూజ చేశారు. బహిరంగ సభ ఏర్పాటు నిమిత్తం యంత్రాలతో పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నట్లు టిడిపి నేతలు తెలిపారు.

## శ్రీ కుమారస్వామి తిప్పవద్ద వినాయక స్వామి మండపం పనులు పరిశీలన

- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు


కుమారస్వామి తిప్ప అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న దేవస్థానం చైర్మన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంకి దేవాలయం విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి తిప్ప వద్ద వినాయక స్వామి మండపాన్ని పనులను ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పనులను పరిశీలించి అధికారులకు కాంట్రాక్టర్లకు తగు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకి దేవాలయమైన విజ్ఞానగిరి పై వెలసిన కుమార స్వామి కొండ కింద వినాయక స్వామి మండపమును అధునాతనంగా ఆధ్యాత్మిక ఏర్పాటు చేసే విధంగా ఇంజనీరింగ్ శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా వినాయక స్వామి వారి మండపం స్థలాన్ని కూడా ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పరిసరించి కొలతలు తీయడం జరిగింది. అదేవిధంగా కుమారస్వామి కొండ చుట్టూ ఇరువైపులా ఎంకరోచ్మెంట్ ఎక్కువగా ఉన్న కారణంగా ప్రహరీ గోడను భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా భక్తులు ప్రశాంతంగా ముఖ్యంగా మహిళా భక్తులు మా స్వామి తిప్పకు ప్రవేశించాలంటే చాలా ఇబ్బందికరంగా వాతావరణం ఉంది ఆకారణంగా ఇరువైపుల ఎంకరోచ్మెంట్ కంట్రోల్ చేస్తూ అక్కడ వెంటనే ప్రహరీ గోడను ఏర్పాటు చేయమని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది తెలియజేశారు. అదేవిధంగా వెంటనే పనులు కూడా ప్రారంభం చేయడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ నూక రత్నమ్మ, డిఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ వేణుగోపాల్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ మరియు కాంట్రాక్టర్ గుమ్మడి బాలకృష్ణయ్య దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలునికి ఆర్థిక సహాయం



తొట్టంబేడు, మేజర్‌న్యూస్: మండలంలోని కాసరం హరిజనవాడలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్నపుడు 3సం.వయసున్న తన కుమారుడు భాను ప్రకాష్ బ్లడ్ క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతున్నాడని వేలూరులో చికిత్స పొందుతున్నాడని కాసరం హరిజనవాడకి చెందిన వి. ప్రభాకర్ వినుతకి తెలపడంతో అప్పటికప్పుడే 20,000 రూపాయలు చెక్కు ద్వారా ఆర్థిక సహాయం చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా సిఎంసి హాస్పిటల్ డాక్టర్లుతో మాట్లాడి డిశ్చార్జ్ ఏర్పాట్లు చేసి, చెన్నై ఎగ్మోర్ హాస్పిటల్‌లో ఉచిత చికిత్సకి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్ర శేఖర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పేరుకే వైద్యులు-ఆసుపత్రికి రారు!

- ఫార్మసిస్టే డాక్టర్లు-పత్తాలేని స్టాఫ్ నర్సులు..
- విధులకు రాని ల్యాబ్ టెక్నీషియన్.. ఇది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరుకు మాత్రమే అక్కడ డాక్టర్లు సక్రమంగా రారు.వస్తే సరిగా పనిచేయరు.ఏమైనా అడిగితే మేం ఛూసుకుంటాం లే అంటారు.ఇది పేరుకు మాత్రమే 24 గంటల ఆసుపత్రి ఇందులో ఇద్దరు డాక్టర్లు,ముగ్గురు స్టాఫ్ నర్సులు,ఒక ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మసిస్టు,పి.హెచ్.యన్ ఇలా దాదాపు పదిహేడు మంది సిబ్బంది ఉంటే నేడు కేవలం ఫార్మసిస్టు, అటెండర్, యుడిసిపిహెచ్‌యన్ మాత్రమే విధులలో ఉన్నారు. ఐతే ఆసుపత్రి విధులలో ఉండాల్సిన డాక్టర్లు వాళ్ళ సొంత పనులలో ఉన్నారు.ఐతే ఎవరైనా ఆన్ డ్యూటీ వెళుతున్నప్పుడు మూమెంట్ రిజిష్టర్‌లో రాయాల్సిన అవసరం ఉందా? లేదా? 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక ఆన్ డ్యూటీ డాక్టర్ ఉండాలి.ఇంకోక డాక్టర్ ఫీల్డ్‌లో ఉండవచ్చును. అలాగ పదిహేను రోజులు ఒక డాక్టర్,పదిహేను రోజులు ఇంకోడాక్టర్ పనిచేయాల్సి ఉంటుంది. ఐతే ఇక్కడ డాక్టర్లు అందుకు విరుద్ధంగా పనిచేస్తున్నారు. ఇక పోతే స్టాఫ్ నర్సులు ముగ్గురు ఉండాలి. వాళ్ళకు షిఫ్ట్ ప్రకారం డ్యూటీలుంటాయి. ప్రతి స్టాఫ్ నర్స్‌కు ఎనిమిది గంఆ లు డ్యూటీ ఉంటుంది. ఐతే నేడు ఏ స్టాఫ్ నర్స్ కూడా డ్యూటీకి రాలేదు.





ఇదేమని యుడిసిని అడిగితే నాకేం తెలియదు.అని అంటున్నారు. పోనీ సి.యల్ ఐనా పెట్టారా? అంటే అదికూడా తెలియదంటున్నారు. అంటే చౌడేపల్లి ప్రాథమిక ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించలేదని, సమయానికి రావడం లేదని,విధులకు హాజరు కాకుండా మరుసటి రోజు అటెండెన్స్ లో దిద్దడం వంటివి చేస్తున్నారని ఇట్టే తెలిసిపోతుంది. ఆసుపత్రికి ఎవరైనా ఏదైనా అత్యవసర చికిత్స కోసరం వస్తే అంతే సంగతులు. ఎందుకంటే గతం లోకూడా అత్యవసర విభాగంలో సక్రమంగా విధులు నిర్వహించక చనిపోయిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఈ సమస్య పైన ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ ను వివరణ అడుగ్గా ఈ విషయం తమదృష్టికి వచ్చిందని వెంటనే ఈ సమస్య ను స్థానిక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉన్న తాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూస్తామని ఆయన అన్నారు.

# సీఎం జగన్‌కే పట్టాభిషేకం

### చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తిరిగి పట్టాభిషేకం చేయనున్నారని తుడా ఛైర్మెన్, చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. కురుక్షేత్ర యుద్ధమైన 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం మనదే అంటూ ధీమా వ్యక్తం చేశారు. గురువారం పాకాల మండలం మొగరాల, మద్దినాయనపల్లి, గానుగపెంట, పెద్దరామాపురం పంచాయతీల్లో 'వైఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం అత్యంత వేడుకగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. బాణసంచా పేలుళ్లు, పూల జల్లులు, హారతులు పడుతూ అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ రంగులతో రూపొందిన గజ మాలతో పార్టీ నాయకులు సత్కరించారు. ప్రతి పంచాయతీలో ప్రభుత్వ సంక్షేమ పథకాల జాబితా బోర్డులను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. అలాగే వైఎస్సార్సీపీ పార్టీ జెండాలను ఆవిష్కరించిన మోహిత్ రెడ్డి జై జగన్, జై చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఆయా గ్రామాల్లో కలియ తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. అందరికీ వినమ్రంగా నమస్కరిస్తూ ముందుకు సాగారు.

**పడిలేచిన కెరటం:** ప్రజల కోసం పడిలేచిన కెరటంలా.. ప్రజా ఆపద్బాంధవుడిగా సంక్షేమ పథకాల అమలుకు సీఎం జగన్ అవతరించారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆర్థిక భరోసా కల్పించారని తెలిపారు. మహిళలు మహారాణులుగా ఎదిగేందుకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందే దిశగా చొరవ తీసుకొన్నారన్నారు. కులం, మతం, వర్గం, పార్టీ లకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల భారిన పడిన బాధితుల ఆవేదన వర్ణనాతీతం అన్నారు. సీఎం జగనన్న ప్రభుత్వ పథకాలను ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా ప్రజల గడప వద్దకే, వారి ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు. సంక్షేమం తోనే సరిపెట్టుకోలేదన్నారు.. అభివృద్ధి కూడా అంతే తరహాలో చేసి చూపారన్నారు. విద్యార్థులకు విద్యా భరోసా, వృద్దులకు పెన్షన్ కానుక, మహిళలకు వైఎస్సార్ ఆసరా, ఆరోగ్య శ్రీ తో మెరుగైన వైద్యం అందజేస్తూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నారని వెల్లడించారు. సచివాలయం, రైతు భరోసా వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజల చెంతకు చేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకులు ఇచ్చే హామీలు నమ్మవద్దన్నారు. మా ప్రభుత్వంలో మేలు జరిగిందని నమ్మితేనే ఓటు వేయాలని అభ్యర్థించారు. సంక్షేమ పాలన కావాలంటే తప్పక సీఎం జగన్ మళ్లీ రావాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల నుంచి ప్రశంసలు పొందుతున్న ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా నేను గర్వపడుతున్నానని మోహిత్ రెడ్డి తెలిపారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ప్రజాక్షేత్రంలో ప్రజా నాయకుడిగా ఎదిగి ప్రజల నుంచి మెప్పు పొందుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని వివరించారు. సీఎం జగనన్న వ్యక్తిగత సైనికుడిగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి.. ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నారని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన కుటుంబ సభ్యులుగా భావించి పండుగ సందర్భాల్లో, విపత్కర పరిస్థితిల్లో అండగా నిలుస్తూ భరోసా కల్పించిన సందర్భాన్ని విశదీకరించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, నా నియోజకవర్గానికి, నన్ను ఆదరించే ప్రజలు, శ్రేయోభిలాషులు గర్వపడేలా చరిత్రలో నిలిచిపోయేలా ప్రజా సేవకు అంకితమవుతానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆదరించి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజకీయంగా చంద్రగిరిలో యువనాయకుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చరిత్ర తిరగరాస్తారని మాజీ ఎమ్మెల్యే జయదేవ్ నాయుడు, పంచాయతీ ప్రజాపతినిధులు ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యక్తిగతంగా తన సొంత నిధులతో వివాహ కానుక, సంతలలో ఉచిత భోజన సదుపాయం, పండుగ కానుకలు తదితరాలను ప్రజలకు అందిస్తూ ప్రజా సేవకుడిగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆయన తనయుడు మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీ తో గెలిపించుకుందామని.. అందుకు మీరు సిద్ధమా అంటూ ప్రజలను కోరగా.. సిద్దం అంటూ ప్రజలు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. పాకాల మండలంలో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయన్నారు. మొగరాల పంచాయతీలో మొగరాలలో రూ.6.30 కోట్లు అభివృద్ధి పనులు చేపట్టగా, సంక్షేమ నిధులు రూ.25.36 కోట్లు పంపిణీ చేసినట్లు వివరించారు. మద్దినాయనపల్లిలో రూ.7.88 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, రూ.18.18 కోట్ల సంక్షేమ నిధులు అందించామన్నరు. గానుగ పెంట పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు రూ.4.72 కోట్లు, సంక్షేమ పథకాల ద్వారా రూ.23.49 కోట్లు ప్రజలకు అందజేశామన్నారు. పెద్దరామాపురం పంచాయతీలో అభివృద్ధి పనులకు రూ.4.08 కోట్లు, సంక్షేమ పథకాల కింద రూ.3.81 కోట్లు నిధులు అందజేసినట్లు వివరించారు. ప్రతి ఇంటికి రూ.3 లక్షల ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకానాదం, పార్టీ మండల కన్వీనర్ నంగా నరేష్, డివిజన్ అధ్యక్షులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాలకు నివాళులు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్:** స్థానిక వివి మహల్ రోడ్డులోని అమర గాయకులు ఘంటసాల విగ్రహానికి రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ప్రతి నెల ఒకటో తేదీ ఘంటసాల విగ్రహానికి పాలభిషేకం చేయడం అనువాదిగా వస్తుందని, ఇందులో భాగంగానే మంగళవారం అభిషేకం నిర్వహించి పూలమాలతో ఘంటసాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఘంటసాల అభిమాని ఎస్బిఐ బ్యాంక్ మాజీ మేనేజర్ ప్రసాద్ దంపతులును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల అభిమానులు సురేష్ స్వామి, తిరుమలయ్య, టీ సుబ్రమణ్యం రెడ్డి, ఆంజనేయులు, ఆది స్వామి, చంద్ర శేఖర్ రెడ్డి, పద్మనాభం పాల్గొన్నారు.





శ్రీకాళహస్తిలో కళాకారులు సమావేశం

## ఫలించిన జానపద వృత్తి కళాకారులు పోరాటం

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: జాన పద వృత్తి కళాకారుల పోరాటం ఎట్టకేలకు ఫలించింది. స్వయం భు చెంత అఖండ శివనామ సం కీర్తన చేసేందుకు ఆమోదం లభించింది. స్థానిక శ్రీకాళహస్తీ శ్వరాలయ ప్రాంగణంలోని సాం స్కృతిక కళావేదికపై గురువారం జానపద వృత్తి కళాకారుల అఖం డ శివనామ సంకీర్తన కార్యక్ర మం ఘనంగా ప్రారంభమైంది. అన్నమయ్య కళాక్షేత్రం పీఠా ధిపతి విజయ శంకరస్వామి ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తిరుపతి జిల్లా జానపద వృత్తి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో తిరుమల తరహాలో ముక్కంటి చెంత అఖండ శివనామ సంకీర్తన జరపాలంటూ ఏడాది పాటు పోరాటం చేసిన సంగతి తెలిసిందే. వీరికి తిరుపతి అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శంకర స్వామి సంపూర్ణ మద్దతు తెలిపి పో రాటం ముందుకెళ్లేందుకు సహకరించారు. దీంతో అఖండ శివనామ సంకీర్తన చేసేందుకు ఆలయం అనుమతినిచ్చింది. ఆ మేరకు తిరుపతి, నెల్లూరు జిల్లాలకు చెందిన జానపద వృత్తి కళాకారులు శివనామస్మరణలతో సాంస్కృతిక కళావేదికను హోరెత్తించారు. జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు మురళి, జిల్లా కన్వీనర్ సంక్రాంతి వెంకటయ్య, గెడి వేణు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓగా రాజేంద్రన్

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెను మూరు మండల విద్యాశాఖ అధి కారిగా ఎన్ రాజేంద్రన్ గురువా రం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో గంగాధర నెల్లూరు మండల ఇంచార్జ్ విద్యా శాఖ అధికారిగా పని చేశారు. ప్రస్తుతం బంగారుపాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులుగా పని చేస్తున్న రాజేంద్రన్ విద్యాశాఖ ఆర్ జెడి వెంకటరమణారెడ్డి ఉత్తర్వుల మే రకు పెనుమూరు ఎంఈఓ గురు వారం మధ్యాహ్నం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా రాజేంద్రన్ మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయులకు, విద్యాశాఖకు అనుసంధానంగా పనిచేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతికి కృషి చేయాలన్నారు. విద్యాశాఖ పరంగా తన దృష్టికి వచ్చిన సమస్యలు తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని టీచర్లు, వివిధ పార్టీల నేతలు ఎంఈఓ రాజేంద్రన్ ను ఘనంగా సన్మానించారు.



మండల విద్యాశాఖ అధికారిగా
బాధ్యతలు చేపడుతున్న రాజేంద్రన్

## మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో టెక్ ఫెస్ట్‌లు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో టెక్ ఫెస్ట్‌లు నిర్వహిస్తు న్నామని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతి తెలిపారు. గురువారం టెక్ ఫస్ట్‌లకు సంబంధించిన పోస్టర్లను వివిధ విభాగాల అధిపతులతో కలిసి వీసీ ఆవిష్కరించారు. మార్చి 5 నుండి 6వ తేదీ వరకు సిఎస్ సి-సెలొస్ట్రా, మార్చి 12 నుండి 13 వరకు ఈసిఈ-సదర్శ 2కె24, మార్చి 14 నుండి 15 వరకు ఈఈఈ విద్యుత్సవ్ 2కె24, మెక్ -మెక్ అరెనా 2కె2 లను నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల్లో సబ్జెక్టు స్కిల్స్‌ను పెంపొందించడానికి, విద్యార్థుల్లో నూతన ఆలోచనలను కలిగించడమే ముఖ్య ఉద్దేశంగా టెక్ ఫెస్ట్‌లు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ ఈవెంట్లలో పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్ పో, టెక్ ఐడియాజ్, టెక్నికల్ క్విజ్‌లు ఉన్నాయన్నారు. వివిధ సాంకేతిక సంస్థలకు చెందిన విద్యార్థులు ఈవెంట్లలో పాల్గొంటారని విసి భారతి తెలిపారు. ఈ పోస్టర్లు ఆవిష్కరణలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని, ఎస్ఓఈటి డైరెక్టర్ ప్రొఫెసర్ పి.మల్లికార్జున, ప్రొఫెసర్లు, విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు, అధ్యాపకులు, కన్వీనర్లు, కో-కన్వీనర్లు పాల్గొన్నారు.




## ఏపీకి ప్రత్యేక హోదా ప్రకటించాలి- చిత్తూరు డిసిసి అధ్యక్షుడు

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ తెలిపారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్‌లో నిరసన కార్యక్రమంలో పాల్గొననున్నట్లు చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, ఆంధ్ర ప్రదేశ్‌కు విభజన హామీలు అమలు చేయాలని, పోలవరాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు.



ఈ అంశాలపై అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్‌లో చట్టం చేసిందని దాన్ని అమలు పరచకుండా, తిరుపతిలో వెంకన్న సన్నిధిలో మోడీ ఇచ్చిన హామీని కూడా తుంగలో తొక్కారని,మోడీ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ పై సవతి తల్లి ప్రేమ చూపుతోందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన 25 మంది వైసిపి, టీడీపీ ఎంపిలు ప్రస్తుతం జరుగుతున్న చివరి పార్లమెంట్ సమావేశాలలోనైనా చర్చకు పట్టుపట్టి ఆంధ్ర ప్రదేశ్‌కు న్యాయం జరిగేదాకా పోరాడాలని, అప్పుడే ఆంధ్రప్రదేశ్ ప్రజలు హర్షిస్తారని పోటుగారి భాస్కర్ కోరారు.

## స్త్రీ శిశుమరణాలు తగ్గించాలి : డిపిఎంఓ

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** రక్తహీనతతో, పిల్లలు, గర్భవతులు, బాలింతల మరణాలను తగ్గించడమే లక్ష్యంగా,ఆరోగ్య సిబ్బంది పనిచేయాలని జిల్లా టాస్క్ ఫోర్స్,డిపిఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం వరదయ్యపాలెం మండలంలోని కారిపాకం సచివాలయం పరిధిలో రక్త హీనత ఉన్న స్కూల్ పిల్లలను, గర్భవతులను, గుర్తించి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.అందుకు అవసరమైన మందు బిళ్ళలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి నాగేంద్రకుమార్, నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం అధికారి పి ప్రకాష్, డిపిహెచ్ఎన్ బేబీరాణి, వరదయ్యపాలెం వైద్యాధికారి ఎన్ ఉదయ్ కుమార్,సిహెచ్ఓ మధు సూదన్,హెల్త్ అసిస్టెంట్ కృష్ణవేణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మినిస్టర్ వైట్ వస్త్రషోరూం ప్రారంభం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఎయిర్ బైపాస్ రోడ్డులో, అన్నమయ్య కూడలి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మినిస్టర్ వైట్ వస్త్ర షోరూంను గురువారం మినిస్టర్ వైట్ గ్రూప్ అధినేత ఎస్.పోతురాజు దంపతులు పూజలు నిర్వహించి మినిస్టర్ వైట్ షోరూంను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తమిళనాడులోని పోలీస్ గ్రూప్ నుంచి వచ్చిన అత్యుత్తమ నాణ్యమైన ట్రెడిషనల్ షో రూం మినిస్టర్ వైట్ వస్త్ర షోరూం అని తెలిపారు. గత 17 సంవత్సరాలుగా తమిళనాడులో అనేక మినిస్టర్ వైట్ గ్రూప్ షోరూంల ద్వారా అత్యుత్తమమైన, నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ అశేష ప్రజాదరణ పొందడం జరిగిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో మొట్ట మొదటి సారిగా తిరుమల శ్రీవారి పాదాల చెంతనున్న ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతిలో మినిస్టర్ వైట్ షోరూం ఏర్పుటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం చాలా సంతోషకంగా ఉంద న్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా ఆకర్షణీయమైన పంచలు, షర్టు సరికొత్త డిజైన్లలో లభిస్తాయన్నారు. ఏడాది పిల్లల నుంచి 18 సంవత్సరాల వయస్సు గల యువకుల వరకు అన్ని రకాల పంచలు, దోవతీలు, కుర్తాలు, షర్టులు అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. మినిస్టర్ వైట్ వస్త్ర షోరూం ప్రారంభం సందర్భంగా తిరుపతి క్లాత్ మర్చంట్ అండ్ రెడిమేడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామిరెడ్డి, ప్రతినిధులు, వివిధ వస్త్ర వ్యాపారులు హాజరై మినిస్టర్ వైట్ గ్రూప్ అధినేత ఎస్.పోతురాజు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరసిద్ధి వినాయక స్వామి సన్నిధిలో సత్యవేడు నియోజక ఇన్‌చార్జ్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** కాణిపాకం శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని వైసిపి సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జ్ నూక తోటి రాజేష్ గురువారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. రాజేష్‌ను రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి సత్యవేడు వైసిపి ఇన్చార్జిగా ప్రకటించడంతో కుటుంబ సభ్యులతో కలిసి కాణిపాకంకు వచ్చారు. వైసిపి గెలుపు కోసం వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూక తోటి రాజేష్ మాట్లాడుతూ తనకు సత్యవేడు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిధున రెడ్డిలకు రుణపడి ఉంటానని తెలిపారు. వారి సహాయ సహకారాలతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.



కుటుంబ సభ్యులతో వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న రాజేష్

## ప్రత్యర్థులు గుండెల్లో రీసౌండ్ రావాలి

**- వైయస్సార్ పార్టీ మహిళా నేత బియ్యపు వాణి రెడ్డి**

తొట్టంబేడు, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రచారంలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం, పొయ్య పంచాయతీలో పొయ్యకోతురు, రామానాయుడు ఎస్టి కాలనీ, పొయ్య హరిజన వాడ, పొయ్య గ్రామాల్లో ప్రతి గడపలో జగనన్న పథకాలు ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. మరో 2 నెలలులో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మకండి. ముందుగా బియ్యపు శ్రీవాణి రెడ్డికి తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజ మాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మునిరత్నం, పార్టీ కన్వీనర్ శంకరయ్య, కన్వీనర్ భక్తవత్సలం, పిఎసిఎస్ చైర్మన్ మణి నాయుడు, కోవి చంద్రయ్య నాయుడు, ఢిల్లీ బాబు, భాస్కర్, గేరటారెడ్డి, శ్రీరాములు రెడ్డి, గురవారెడ్డి, గిరి రెడ్డి, మోహన్, మనీ, నరసింహులు, నెలవళ్ళ ప్రసాద్, గంధం శీను, రాజేంద్ర, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, వీరస్వామి, సుబ్బరాయుడు, వెంకీ, సుబ్బయ్య, అల్లయ్యా, రమణారెడ్డి, రంగయ్య, చంద్రబాబు, గోపి నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, రమణయ్య నాయుడు, సుబ్రమణ్యం యాదవ్, నరసింహా నాయుడు, వెంగళరావు, దీపక్ మరియు మండల నాయకులు, కార్యకర్తకు పాల్గొన్నారు.



వైయస్సార్ పార్టీ ప్రచారంలో వాణిరెడ్డి

## రొంపిచెర్ల నాయకులకు వైఎస్ఆర్సీపీలో కీలక పదవులు



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మండల నాయకులకు వైఎస్సార్సీపీలో జిల్లా, నియోజకవర్గాలలో కీలక పదవులలో నియమిస్తూ వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ చిత్తూరు జిల్లా కమిటీలను ఏర్పాటు చేశారు. అందులో వైఎస్సార్సీపీ మైనార్టీ విభాగ జిల్లా ఉపాధ్యక్షుడిగా రొంపిచెర్ల కు చెందిన వై. కరీముల్లా, వైఎస్సార్సీపీ జిల్లా మైనార్టీ కార్యదర్శిగా రొంపిచెర్ల కు చెందిన పి.ఎం.డి. బషీరుద్దిన్, చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సీపీ ఎస్సీ విభాగ జిల్లా సంయుక్త కార్యదర్శిగా బొమ్మయ్యగారి పల్లికి చెందిన రత్నకిషోర్, పుంగనూరు నియోజకవర్గ పుంగనూరు నియోజకవర్గ కార్యదర్శిగా గురుకువారి పల్లెకు చెందిన బి. బాలాజీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్సీపీ పార్టీ అభివృద్ధికి చురుకుగా పని చేసినందుకు తమ సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ అవకాశం కల్పించారని అన్నారు. తన నియామకానికి, ఈ పదవి అందజేయడానికి కృషి చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డి , వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కే.ఆర్.జే.భరత్‌కి రుణపడి వుంటామని అన్నారు. తన పై నమ్మకం వుంచి పదవి ఇచ్చినందుకు వైఎస్సార్సీపీని జిల్లా స్థాయిలో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## మదర్ థెరిసా కళాశాలలో రెండురోజులు ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్

**గంగవరం, మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశా లలో ఫిబ్రవరి 2, 3వ తేదీల్లో హై స్కూల్ పిల్లలకు ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ జరగబో తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం రవీం ద్రబాబు పేర్కొన్నారు. మదర్ థెరిసా ఇంజనీ రింగ్ కళాశాలతో పాటుగా కుప్పంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, బెంగళూ రుకు చెందిన సైనోపాసిస్ అనే సాఫ్ట్వేర్ కం పెనీ వారుకలిసి ఉమ్మడిగా ఈ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు, ఎగ్జిబిషన్లో చిత్తూరు జిల్లా డీఈవో జి విజయేంద్ర రావు ప్రారంభిస్తా రని, మూడో తేదీన ముగింపు సమావేశానికి చిత్తూరు డివై ఈవోజి చంద్రశేఖర్ హాజరవు తున్నారని వారు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్లో వివిధ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు, వెరీ సహకారంతో హైస్కూల్ విద్యార్థులు తయా రు చేసిన మొత్తం 70 ప్రాజెక్టులు ఇందులో ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్లో ఉత్త మ ప్రాజెక్టులుగా ఎంపికైన 5 లేదా 6 ప్రాజెక్టులను హైదరాబాదులో జరగబోయే జాతీయ ఎగ్జిబిషన్లో ప్రదర్శిస్తారని రవీంద్రబాబు తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన ఈ ఎగ్జిబిషన్లో పలమనేరు పరిసర ప్రాంతాల్లోని హై స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రయోజనం పొందాలని వారు తెలి పారు. నేడు, రేపు తేదీలలో జరగబోయే ఈ కార్యక్రమంలో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌం డేషన్, సైనోపాసిస్ కంపెనీ అధికారులు, కళాశాల ఎం.ఆర్ సునీల్, డైరెక్టర్ రాజేం దర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మి కాంత్ రెడ్డి, ఈసీఈ హెచ్ఓడి రామమూర్తి, హెచ్వోడీలు, అధ్యాపకులు విద్యార్థులుపాల్గొంటారు.

## చీకటి చట్టాన్ని రద్దు చేయండి

**- రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయవాదుల డిమాండ్**

తిరుపతి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ “చీకటి చట్టాన్ని” వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ప్రముఖ న్యాయవాది ఎం ఎన్ మనీ డిమాండ్ చేశారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ తిరుపతి కోర్టులో గత 25 రోజుల నుంచి న్యాయవాద సంఘ నేతలు నిరాహార దీక్షకు దిగారు. ఈ దీక్ష గురువారం నాటికి 25వ రోజుకు చేరింది. ఈ నిరాహార దీక్షకు ప్రముఖ న్యాయవాది ఎం ఎన్ మనీ పలువురు న్యాయవాదులు ఇతర సంఘాల నేతలు మద్దతు పలికారు. దీనిలో భాగంగా తిరుపతి కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు భూ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా చేస్తున్న 25వ రోజుకు రిలే నిరాహార దీక్షకు ఎం ఎన్ మనీ సంఘీభావం తెలిపి ప్రసంగించారు!ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది ఎం ఎన్ మనీమాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన చీకటి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని పలువురు న్యాయవాదులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న భూహక్కుల చట్టం 27/ 2023 ను న్యాయవాదులతో పాటు ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ప్రజలు వారి ఆస్తులపై హక్కులు కోల్పోయే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి “ధర్మాన అధర్మంగా” మాట్లాడుతున్నారని భూ హక్కుల చట్టం కార్యరూపం దాల్చలేదని అధికారులను నియమించడం లేదని ఒకపక్క చెబుతూ మరోపక్క ప్రభుత్వ జీవోలను విడుదల చేయడం యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ద్రోహం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజల ఆస్తుల హక్కులకు భంగం కలిగించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు వెంటనే “ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్” చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు! రాష్ట్ర “ప్రజల ఆస్తులపై ప్రభుత్వ పెత్తనం” ఏమిటని ఆ హక్కు అధికారం ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని మండి పడ్డారు! హైకోర్టుని ఆశ్రయించే విధంగా ప్రజల ఆస్తులను తమ గుప్పెట్లో పెట్టుకునే విధంగా ప్రభుత్వం ఈ దుర్మార్గపు చట్టాన్ని ప్రజలపై రుద్దే ప్రయత్నం చేయడం శోచనీయమన్నారు! భూ హక్కుల చట్టాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని లేకుంటే రాష్ట్ర ప్రజలకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన వస్తుందని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలోన్యాయవాదులు ఉషారాణి, నాగభూషణం, మమత, నాగరాజు, బాలకృష్ణ రెడ్డి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# రా కదిలి రా సభను విజయవంతం చేయండి



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** చంద్రబాబు నాయుడు ఈనెల 6న జీడీ నెల్లూరు నియోజకవర్గంలో రా కదిలి రా అనే సభ సమావేశానికి హాజరవుతారని ఈ సభను విజయవంతం చేయాలని జీడి నెల్లూరు టిడిపి ఇన్చార్జి డాక్టర్ థామస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేసి రానున్న ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేసి చంద్రబాబు నాయుడుని సీఎం చేసి జీడి నెల్లూరు నియోజకవర్గాన్ని ఆయనకు కానుకగా ఇవ్వాలని అన్నారు కావున ఈ సభను ప్రతి ఒక కార్యకర్త కలిసికట్టుగా పనిచేసే ప్రతి ఒక బూత్ నుంచి బూత్ కన్వీనర్లు జన సమీకరణ చేయాలని తెలిపారు ఇకమీదట కుప్పం అంటే టిడిపికి ఏ విధంగా కంచుకోటనో అదే విధంగా జీడి నెల్లూరు నియోజకవర్గాన్ని మరో కుప్పంగా మార్చాలని తెలిపారు అనంతరం జీడి నెల్లూరు లోని రామానాయుడు పల్లి వద్ద జరిగే బహిరంగ సభకు భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పురం మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు టిడిపి రాష్ట్ర ప్రభావశీల గుర్తింపు సభ్యుడు చిట్టిబాబు నాయుడు శ్రీధర్ యాదవ్, గుండయ్య, రాజశేఖర్ నాయుడు, బాలాజీ నాయుడు, నిరంజన్ రెడ్డి, హేమాద్రి యాదవ్ , టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వర్సిటీలో ప్రాంగణ ఎంపికలు

**- రూ.8 లక్షలుతో ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసిన**
**- హెచ్ ఆర్ మేనేజర్ పియానో**

**తిరుపతి కార్పొరేషన్‌మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మెకానికల్ విద్యార్థులుకు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన పరీక్షల్లో 17 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరికి టెక్నికల్ హెచ్ఆర్ ఇంటర్వ్యూ నిర్వహించడానికి స్కంబర్గ్ కంపెనీ ప్రతినిధులు గురువారం మహిళా వర్సిటీకి విచ్చేసి ఎంపిక మహిళా వర్సిటీ రిజిస్టర్ రజిని తెలిపారు. స్కంబర్గ్ కంపెనీ ప్రతినిధులు విచ్చేసి మహిళా వర్సిటీ లోని స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చెందిన విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించి ఆన్లైన్లో టెక్నికల్ రౌండ్‌ని నిర్వహించారు. టెక్నికల్ విభాగంలో ఉత్తీర్ణులైన విద్యార్థినీలను హెచ్ ఆర్ మేనేజర్ పియానో ఇంటర్వ్యూ నిర్వహించి 3 విద్యార్థినిలను ఎనిమిది లక్షలతో ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా పియానో, రిజిస్టర్ ప్రొఫెసర్



ఎన్ రజినిలు మాట్లాడుతూ యూనివర్సిటీ ఇండస్ట్రీ కోలాబరేట్ అవ్వాలని, ఆర్థికంగా వెనుకబడిన స్టూడెంట్స్ కి ఇంటెన్షిప్, స్కాలర్షిప్స్ ఇచ్చి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి ప్రొఫెసర్ బి కిషోరీ, ఫార్మర్ ప్లేస్మెంట్ అధికారి ప్రొఫెసర్ ఉష కోఆర్డినేటర్ మిస్టర్ ఈ రమేష్ బాబు మిస్ బి మాధవి మిస్సెస్ ఉమ, ప్లేస్మెంట్ మెంబర్స్ పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా పోరాటాల చేస్తున్న సిపిఎంను బలపరచండి

**- ఇంటింటికి ప్రజా నిధి సేకరణలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపు**

**గంగవరం, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ పలమనేరు లో ఇంటింటికి ప్రజా నిధి సేకరణ చేస్తున్న సందర్భంగా ఆదరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి ప్రజా నిధి సేకరణలో భాగంగా గురువారం చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలో ఇంటింటికి ప్రజా నిధి సేకరణ కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమం 15వ తేదీ వరకు జరుగుతుందని ప్రజలు శ్రేయోభిలాషులు అందరూ సిపిఎం పార్టీకి ప్రజా నిధిని ఇచ్చి సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రతి బూర్జువా పార్టీ ప్రజల దగ్గరకు వచ్చి అబద్దాలు చెప్పి డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసి ఓట్లు అడుగుతారని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై భారాల మీద భారాల మోపుతారని విమర్శించారు. కానీ సిపిఎం మాత్రం ప్రజల నుంచే ప్రజానిధి వసూలు చేసి ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు. బూర్జువా పార్టీలు కార్పొరేట్ శక్తుల వద్ద కాంట్రాక్టుల వద్ద వేల కోట్లు వసూలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వారికోసం ప్రభుత్వాలు పనిచేస్తాయని తెలిపారు. కానీ దానికి భిన్నంగా సిపిఎం పార్టీ ప్రజల నుంచే ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్నది అన్నారు. రాష్ట్రంలో ఐదు సంవత్సరాలుగా



ప్రత్యేక హోదా కోసం, ఉపాధి కోసం, మహిళలపై జరుగుతున్న దాడులు పై నిరసనగా, ప్రజలపై భారం పడుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు రేట్లు తగ్గించాలని అనేక రకాల పోరాటాలు నిర్వహించిన ఘనత సిపిఎం దే అన్నారు. అందువల్లే ప్రజలందరూ కూడా సిపిఎం ఉద్యమాలను సిపిఎం కార్యక్రమాలను బలపరిచి పార్టీ బలోపేతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా ,ఓబుల్ రాజు, పట్టణ నాయకులు ఈశ్వరయ్య, జయంతి, ధనలక్ష్మి, రాజా, సుబ్రమణ్యం సరస్వతి, ప్రతాప్, శ్రీరాములు, ధనమ్మ, రత్నమ్మ, అమరమ్మ, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ అటవీ కార్మికుల ఘన విజయం

- 38 నెలల నిర్విరామ రిలే నిరాహార దీక్షలకు ముగింపు
- కార్పొరేషన్ నుంచి కార్మికులకు మినహాయింపు
- టైం స్కేల్ వర్తింపుతో వేతనాల పెంపు
- కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష వరమింపజేసిన టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** పోరాడుతున్న టిటిడి అటవీ కార్మికులను లక్ష్మీ శ్రీనివాస కార్పొరేషన్ నుంచి మినహాయించామని, వారికి టైం స్కేల్ వర్తింప చేస్తున్నామని, వేతనాలు పెంచు తున్నామని, టీటీడీ బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రకటించారు. గత 38 నెలలుగా అటవీ కార్మికులు నిర్విరామంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న విషయం విధితమే. సమస్యలు పరిష్కారం కానీ నేపథ్యంలో జనవరి 27వ తేదీ నుంచి నిరవధిక నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి నేతృత్వంలో ప్రారంభించారు. 29వ తేదీన దీక్షలో ఉన్న వారి అరెస్టు అనంతరం, మరొక బృందం నిరవధిక నిరాహార దీక్షలను కొనసాగిస్తున్న విషయం విధితమే. ఆరు రోజులుగా సాగుతున్న నిరవధిక నిరాహార దీక్షలు తీవ్ర ఉద్రిక్త పరిస్థితిని తిరుపతి నగరంలో సృష్టించాయి. గురువారం టిటిడి అటవీ కార్మికులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతుగా తిరుపతి నగరంలోని ప్రముఖులు, రాజకీయ పార్టీలు టిటిడి పరిపాలనా భవనం వద్ద నిరాహారదీక్షకు పూనుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సమస్య పరిష్కారానికి టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి ల జోక్యంతో జెఇఓ వీరబ్రహ్మం, లక్ష్మీ శ్రీనివాసా కార్పొరేషన్ సిఇఓ శేష శైలేంద్ర, టిటిడి ఫారెస్ట్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు తదితర ఉన్నతాధికారులు యుద్ధప్రాతిపదికన సిఐటియు నేతలు కందారపు మురళి, టి.సుబ్రహ్మణ్యం లతో పాటు అటవీ కార్మికులతో చర్చలు జరిపారు. చర్చలలో మౌలికమైన డిమాండ్ లక్ష్మీ శ్రీనివాసా కార్పొరేషన్ నుంచి కార్మికులను



మినహాయించాలని నేతలు కోరడంతో టీటీడీ యాజమాన్యం అంగీకరించింది. పర్మినెంట్ తమ పరిధిలో లేని అంశం కనుక కార్మికులకు టైం స్కేల్ వర్తింప చేస్తామని 2023 పిఆర్ సి ప్రాతిపదికన 20వేల రూపాయల బేసిక్ తో 22,600 వేతనం చెల్లిస్తామని అధికారులు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను నేతలు తిరస్కరించి పునరాలోచన చేయాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి జోక్యంతో కార్మికులకు మరో రూ. 3125లు వేతనం పెంచుతూ ప్రతి రెండేళ్లకు ఓసారి ఒక్కో కార్మికుడికి 25 మొక్కల పెంపకం బాధ్యతను అప్పగిస్తూ మరో 3125 రూపాయలు పెంచాలని తీర్మానించారు. ఈ ప్రాతిపదికన పోరాడుతున్న అటవీ కార్మికులకు ఇంచుమించు పర్మినెంట్ కార్మికుల వేతనం కు దగ్గరగా పెరిగినట్టు అయింది. దీనికి నేతలు, కార్మికులు సమ్మతించడంతో టీటీడీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి సాయంత్రం 6 గంటలకు హరే రామ హరే కృష్ణ రోడ్డులోని నిరాహార దీక్షా శిబిరం వద్దకు నేరుగా వచ్చి పై ప్రకటన చేశారు. శిబిరంలో నిరాహార దీక్షలో ఉన్న కార్మికులను పేరుపేరునా పలకరిస్తూ నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ప్రసంగిస్తూ తిరుపతి నగరంలోని వివిధ రాజకీయ పక్షాలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలతో పాటు తిరుపతి ప్రముఖులు అపూర్వమైన మద్దతును ఈ ఉద్యమానికి అందించారని, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డిలు సమస్య పరిష్కారానికి చొరవ చూపారని పలుమార్లు అధికారులతో చర్చించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్టు కందారపు మురళి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, రిపబ్లికన్ పార్టీ నేత పూతలపట్టు అంజయ్య, తెలుగుదేశం పార్టీ నేత ఆర్సీ మునికృష్ణ, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నాగేష్, వెంకటాచలపతి, బాలసుబ్రమణ్యం, జై భారత్ పార్టీ నాయకురాలు ముని లక్ష్మి, సాకం నాగరాజు, రాఘవ శర్మ, తమటం రామచంద్రారెడ్డి, డాక్టర్ బాలాజీ, డిఎంసి భాస్కర్ లతో పాటు సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం టి. సుబ్రమణ్యం, వేణు, జయచంద్ర, మాధవ్, ఆర్ లక్ష్మి, రఘు, బుజ్జి, నాగ వెంకటేష్, ముని రాజా, చిన్నా తదితరులు పాల్గొన్నారు. ఉద్యమానికి సహకరించిన అందరికీ అటవీ కార్మిక నేతలు ఈశ్వర్ రెడ్డి, సురేష్ ధన్యవాదాలు తెలిపారు.

## కమిషన్ బంగ్లా పనులు వేగవంతం చేయండి - కమిషనర్ అదితి సింగ్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరపాలక సంస్థ కమిషనర్ బంగ్లా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో వున్న కమిషనర్ బంగ్లాను గురువారం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఇప్పటికే మొదటి స్లాబ్ పూర్తి అయ్యిందని, రెండవ స్లాబ్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్‌కు తెలియజేసారు. కమిషనర్ బంగ్లా స్కెచ్ ని పరిశీలిస్తూ పనులు వేగవంతం చేసి, అనుకున్న సమయంలో పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. కమిషనర్ వెంట తిరుపతి నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్ వున్నారు.



# బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీడీపీదే

- నా ఇంట్లో కుటుంబ పాలన ఉండదు
- 6 అడుగుల నేల ఉంటే చాలనుకునే వాడిని
- ఐటి హబ్ స్థాపించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా...
- ఒక్క అవినీతికి పాల్పడ్డా టవర్ క్లాక్ దగ్గర నిలదీయండి
- ఎమ్మెల్యే చెవిరెడ్డి చంద్రగిరిని గంజాయి వనం చేశాడు
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి బిసిలకు పెద్దపీట వేశారని తర్వాత నారా చంద్రబాబు నాయుడు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేశారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. గురువారం చంద్రగిరిలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మంటపంలో జయహో బిసి సభకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట ఎన్టీఆర్, బిసిల ఆరాధ్య దైవం జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ పెట్టక ముందు పటేల్ వ్యవస్థ రాజ్యమేలుతూ బడుగు బలహీన వర్గాలను తీవ్ర ఇబ్బందులు గురిచేసిందన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి బిసిలకు పెద్దపీట వేసి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించారన్నారు. ఆ తర్వాత నారా చంద్రబాబు నాయుడు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం 24 శాతం తగ్గించిందన్నారు. ఆ పది శాతం రిజర్వేషన్లు కొనసాగి ఉంటే 164 80 పదవులు బిసిలకు దక్కేవన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక 75 మంది బిసి ముఖ్య నేతలను చంపారని ఇందుకు మాచర్ల ఘటనా ఉదాహరణ అని అన్నారు. అన్ని వర్గాల కోసం విదేశీ విద్య పథకాన్ని తెలుగుదేశం పార్టీ తీసుకువస్తే .. ఆ పథకాన్ని నామరూపాలు లేకుండా చేశారని చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమల దేవస్థానం ఛైర్మన్‌గా బిసి సామాజిక వర్గానికి చెందిన పుట్టా సుధాకర్ యాదవ్ ను నియమించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ 13 కార్పోరేషన్స్ ద్వారా 50 నుంచి 150 కోట్లు బడ్జెట్ ప్రవేశ పెడితే వైసీపీ ప్రభుత్వం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రూపాయి నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సోదరుడు రఘునాథ్ రెడ్డి ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే ఏ రోజు అడ్డుపడలేదని.. బిసి సామాజిక వర్గానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు ఒక్క లోడ్ ఇసుక తరలించాలన్న భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరిని గంజాయి వనంలా తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు తల్లిదండ్రుల ఎంత బాధపడుతున్నారో అర్థం చేసుకోవాలన్నారు. పోలీసులు కూడా పట్టించుకోవడం లేదని, సిఐ రాజశేఖర్ పై ఫిర్యాదు చేస్తామన్నారు. 2014లో గెలిచిన ఎమ్మెల్యే అధికారం లేక అభివృద్ధి చేయలేకపోయనని చెప్పిన ఆయన 2019లో గెలిచి పత్తా లేకుండా పోయారన్నారు. మండలంలో 4700ఓట్లు వైసీపీకి మెజారిటీ ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు. 50 పడకల ఆసుపత్రిలో కనీస వసతులు లేవని తెలిపారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు జోలికి వచ్చిన వారందరికీ రిటర్న్ గిఫ్ట్ ఇస్తామన్నారు. ఎమ్మెల్యే అవినీతి అక్రమాలకు సహకరించిన వారంతా తట్టా బుట్టా సర్దుకుని పోవాల్సి వస్తుందన్నారు. 10 ఏళ్లుగా జెండా మోసిన వైసీపీ కుటుంబ సభ్యులకు ఏమైనా న్యాయం జరిందా.. అని ప్రశ్నించారు. నా ఇంట్లో కుటుంబ పాలన ఉండదన్న ఆయన నాకు చెవిరెడ్డి సోదరులులా అన్నదమ్ముల లేరని, నా కొడుకు ఎలక్షన్ తర్వాత బెంగళూరుకు వెళ్లి వ్యాపారాలు చేసుకుంటాడని స్పష్టం చేశారు. 6 అడుగుల నేల ఉంటే చాలనుకునే వాడినన్న ఆయన ఒక్క అవినీతికి పాల్పడితే టవర్ క్లాక్ దగ్గర నిలదీయాలని పిలుపునిచ్చారు. ఒక్క సారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఎలా చేస్తానో చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ అరాచకాల కారణంగా అమరరాజ ఫ్యాక్టరీ తెలంగాణకు వెళ్ళిందన్నారు. ఇక్కడే స్థాపించి ఉంటే ఉద్యోగాలు వచ్చి ఉండేవన్నారు. చంద్రగిరిలో ఐటి హబ్ పెట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డికి నాలుగు పదవులు ఉంటే.. 5 కోట్లు అక్రమ సంపద కూడబెట్టుకున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లను ఇబ్బందులు పెట్టి కానుకలు ఇస్తున్నాడని... బట్టలు అంబాని ఇచ్చాడని.. ఆయన ఇచ్చేదంతా ప్రజల డబ్బునన్నారు. ఎర్రచందనం ఇసుక, మఠం భూములు, గంజాయి అమ్మకాలతో విపరీతంగా సంపాదించిన ఆయన ఈసారి ఓటుకు 5 నుంచి 10 వేల రూపాయలు ఇస్తారన్నారు. ఓటుకు డబ్బులు ఇస్తే చాలనుకుంటున్న ఎమ్మెల్యే కు ఈసారి ఖచ్చితంగా ఓటర్లు బుద్ధి చెబుతారన్నారు.






## గంగమ్మ ఆలయం బాలాలయ స్థాపనకు పూజలు

- దేవస్థానం ధర్మకర్త అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శక్తి స్వరూపిణి ఆలయం శ్రీ ఏడు గంగమ్మలు ఆలయ జీర్ణోద్ధారణ ఆధునీకరణ పనులు చేపట్టడానికి బాలాలయ పూజలు చేపట్టారు. ఆలయంలో కలశ పూజలను అర్చకులు వేద పండిత ఆధ్వర్యంలో శాస్త్ర యుక్తంగా నిర్వహించి, హోమ పూజలు జరిపారు. తదుపరి ప్రధాన కలశ జలాన్ని ఆలయ ఆవరణంలో వైభవంగా ఊరేగించి, గంగమ్మ తల్లికి కలశ జలాలతో విశేష అభిషేకాలు జరిపారు. అనంతరం సంప్రదాయ పద్ధతిలో బాలలాయ పూజలను పేదో యుక్తంగా జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం ధర్మకర్త అంజూరూ తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త అంజూరూ తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఏడు గంగమ్మ ఆలయానికి 40 లక్షలుతో ఆధునికరించి పలు సదుపాయాలు కల్పనతో ఆధ్యాత్మిక శోభ కలిగే విధంగా తీర్చిదిద్దుతామన్నారు, ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు రమాప్రభ, దేవస్థానం అధికారులు డిప్యూటీ ఈవో వెంకట సుబ్బయ్య, దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి, దేవస్థాన అధికారులు సపతి కుమార్, వర్కింగ్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రసాద్, వేద పండితులు అర్ధగిరి, పరిచారకులు చందు శర్మ, పట్టణ ప్రముఖులు అంజూరు బాలసుబ్రమణ్యం, సున్నం మూర్తి, భాస్కర్ ముదిరాజ్, జలకం కిషోర్, పాల మంగళం రవి దేవస్థాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



